గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 04-06-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-06-04 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-06-05 | 2024-06-06 | 2024-06-07 | 2024-06-08 | 2024-06-09 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 11.0 | 15.0 | 10.0 | 4.0 | 3.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.3 | 32.5 | 33.6 | 33.2 | 34.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.8 | 24.6 | 24.2 | 25.0 | 24.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 83 | 86 | 84 | 80 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 67 | 72 | 70 | 65 | 66 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 230 | 230 | 250 | 250 | 250 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 7 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి తేలికపాటి జల్లుల నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగ విత్తదలచుకున్న రైతులు విత్తేందుకు తొందర పడకుండా లోతు దుక్కులు దున్నుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ (లేక) టేబుకోనజోల్ 3 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వెధజల్లుకోవాలి. • నారు మడులు గట్టిగ వున్నప్పుడు నారు తీత కష్టమై వేరు తెగే అవకాశం ఉన్ననందున నారు పీకే వారం రోజుల ముందర సెంటుకు 4-6 కిలోల జిప్సం ను వేసుకొని ఆ తరువాత నారు తీయాలి . |
| చెఱకు | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వు చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భిఊమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత పరిస్థితులలో టమోట పంటలో సూది పురుగు ఆకు ముడుత కలుగజేయడమే కాక కాయల పై సూది మొన రంధ్రాలు చేసి నష్టాన్ని కలుగజేసే అవకాశం వుంది. దీని నివారణకు ఎకరాకు 8 లింగాకర్ష బుట్టలు పెట్టాలి. క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |